వైభవంగా గణేష్ నిమజ్జనం



తిరుపతి గాంధీ రోడ్: తిరుపతి నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని గురువారం అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు. 11 రోజులు ప్రత్యేక పూజలు అందుకున్న వినాయకుని శోభాయాత్ర ఘనంగా సాగింది. ఇందులో జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, టీటీడీ సీవీఎస్వో నరసింహ కిషోర్ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

పాకాలలో..

పాకాల సంతగేటు వద్ద ఏర్పాటు చేసిన భారీ వినాయకుడి విగ్రహాన్ని గురువారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా వినా యకుని వద్ద ఏర్పాటు చేసిన 10 కేజీల లడ్డూను వేలం వేశారు. ఆనంద ఫ్యాన్సీ స్టోర్ యజమాని భానుప్రకాష్ వేలంలో పాల్గొని రూ.33,500లకు లడ్డూ, అలాగే బంగారు నాణేన్ని రూ.13,500 లకు, వెండి నాణేన్ని రూ.3000లకు దక్కించుకున్నారు. అనంతరం స్వామివారి విగ్రహాన్ని ఊరేగించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవగురునాథం, ఎస్.మురళి, ఎన్.ఉమామహేశ్వరన్, మల్లికార్జున పాల్గొన్నారు.



పాకాల సంతగేటు వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం


ఎంపీ విజయసాయిరెడ్డికి ఘన స్వాగతం



విజయసాయిరెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, పార్టీ శ్రేణులు

రేణిగుంట: వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయసాయిరెడ్డికి గురువారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయంలో పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. తిరుపతి పర్యటన నిమిత్తం వచ్చిన ఆయనకు విమానాశ్రయంలో తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బియ్యపు మధుసూదన్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్సీ సభ్యుడు సిపాయి సుబ్రమణ్యం, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలను అందించి స్వాతగం పలికారు. విమానాశ్రయం వెలుపల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఆయన్ను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన రోడ్డు మార్గాన తిరుపతికి బయల్దేరి వెళ్లారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఓడూరు గిరిధర్‌రెడ్డి, రేణిగుంట ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సంధ్యారాణి, ఏర్పేడు మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్‌యాదవ్, కూనాటి రమణయ్యయాదవ్, గంగారి రమేష్, జువ్వల దయాకర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, ప్రభాకర్, వైస్ ఎంపీపీ సుజాత, సర్పంచులు నగేషం, మునిశేఖర్‌రెడ్డి, ఎస్.శివయ్య, పెంచలయ్య, రహీం, ఖదీర్, గిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా సహస్ర సిద్ధి గణపతి హోమం



ఏర్పేడు: మండలంలోని మర్రిమంద బీసీ కాలనీలో గురువారం సహస్ర సిద్ధి గణపతి హోమం, పూజలు వేడుకగా జరిగాయి. ఆలయాన్ని నూతనంగా నిర్మించి 11 రోజుల పాటు వివిధ రకాల అభిషేకాలతో విశేషాలంకరణ చేసి పూజలు చేశారు. చివరి రోజు గురువారం 1008 లడ్డూలతో గణపతికి అభిషేకం, హోమం, విశేష పూజలు నిర్వహించారు. స్వామివారిని పుర వీధుల్లో ఊరేగించారు. గ్రామస్తులు స్వామివారికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు నాగరాజురెడ్డి, మునిరాజా, నాయకులు హేమాద్రి, త్రివిక్రమరావు, గురవారెడ్డి, లోకేష్, సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని గురువారం కేంద్ర సహాయ శాఖ మంత్రి ఎల్.మురుగన్, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి లడ్డూ, ప్రసాదాలతో సత్కరించారు.

ఎస్ఐ స్వాతికి సన్మానం



స్వాతిని సత్కరిస్తున్న ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

తిరుపతి క్రైం: తిరుపతి జిల్లాలో 2018 నుంచి ఎస్ఐగా పనిచేస్తూ ఇటీవల జరిగిన గ్రూప్ వన్ పరీక్షల్లో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన స్వాతి, ఆమె భర్తను జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి గురువారం ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చని స్వాతిని చూసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఏఎస్పీలు వెంకటరావు, విమల కుమారి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ గిరిధర్, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిలు చెల్లించండి

పాకాల : విద్యుత్ వినియోగదారులు బకాయిలను సకాలంలో చెల్లించాలని తిరుపతి రూరల్ ఈఈ వాసురెడ్డి కోరారు. ఆయన గురువారం పాకాలలో విద్యుత్ బకాయిల వసూళ్లపై అధికారులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ గృహ, వ్యవసాయ, పరిశ్రమ, వాణిజ్య విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బకాయిల వసూలుపై దృష్టిసారించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై ఏఈ, ఏడీఈ లేదా కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఏఈలు ప్రశాంత్‌నాయక్, జనార్దన్ పాల్గొన్నారు.

విద్యాబోధనపై అవగాహన



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

తిరుపతి సిటీ: రేణిగుంట మండలం కరకంబాడి రోడ్డులోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కాలేజీలో గురువారం ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. 2023-24 బీటెక్ నూతన విద్యార్థులకు విద్యాబోధనపై అవగాహన కల్పించారు. ఐగర్ డి ప్రొఫెసర్ విజయ్‌మోహన్ పిళ్లై హాజరై విద్యార్థుల క్రమశిక్షణ, బోధనపై సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రిన్సిపాల్ నాదమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్రం జాషువాకు రంగస్థలి నివాళి



గుర్రం జాషువాకు నివాళులర్పిస్తున్న రంగస్థలి ప్రతినిధులు, కళాకారులు

తిరుపతి కల్చరల్: మహాకవి గుర్రం జాషువా జయంతిని గురువారం రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కుల, మతాలు కాదని, మనుషుల్లో మానవతా విలువలు పెరగాలని తన రచనల ద్వారా ప్రజలను చైతన్యం చేసిన గొప్ప కవి జాషువా అని కొనియాడారు. రంగస్థలి కార్యదర్శి కేఎస్.రాజా, అక్కిపల్లి మునిక్రిష్ణయ్య, విజయకుమార్, కళాకారులు సిద్ధేంద్ర శర్మ, కోటేశ్వరరావు, సుబ్రమణ్యంరెడ్డి, చెంగారెడ్డి, శాంబోలు హరినాథ్ పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

తిరుపతి కల్చరల్: తిరుపతిలో గురువారం మిలాద్ ఉన్ నబీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఖాజీ, వైఎస్సార్‌సీపీ జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షుడు షఫీ అహమ్మద్ ఖాద్రి ఆధ్వర్యంలో కృష్ణాపురం ఠాణా వద్ద వెయ్యి మంది పేదలకు అన్నదానం చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. మతాలకు అతీతంగా అందరూ ఐకమత్యంతో జీవించాలని, ప్రవక్త ఆశయ సాధన కోసం సేవా గుణంతో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్‌కే.బాబు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇమ్రాన్ బాషా, షాదీఖానా అధ్యక్షుడు గఫూర్, జాఫర్ పులి, కార్పొరేటర్లు నరసింహ, పొన్నాల చంద్ర, జుబేర్ అహ్మద్, షేక్ మిర్జాన్ సాహెబ్, ఎస్ఏఎల్.జాకీర్ హుస్సేన్, డాక్టర్ హమీనుల్లా, షేక్ చాంద్‌బాషా, నజీర్ ఖాన్ అమీర్ పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి, ప్రభుత్వ ఖాజీ షఫీ అహ్మద్ ఖాద్రి

పశువైద్య శిబిరం విజయవంతం

రేణిగుంట: మండలంలోని కరకంబాడి పంచాయతీ చైతన్యపురంలో గురువారం రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ డైరెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. రేణిగుంట మండల పశువైద్యాధికారి స్రవంతి, కేవీకే పశువైద్య శాస్త్రవేత్త అనూష పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పశువులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పాడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాసులు, రాస్ మహిళా జ్యోతి ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటేష్, గిరిప్రసాద్, ఇందుమతి, శంకరయ్య, స్వాతి, నాగమణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్.స్వామినాథన్ మృతి తీరని లోటు

తిరుపతి కల్చరల్: భారతదేశ ప్రజలకు ఆహార భద్రతను కల్పించి వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన వ్యవసాయ శాస్త్రవేత్త ఆచార్య ఎంఎస్.స్వామినాథన్ మృతి తీరని లోటని భారత గ్రామీణ అధ్యయనం, పరిశోధన అకాడమీ (అగ్రశ్రీ) వ్యవస్థాపక సంచాలకుడు డాక్టర్ డి.సుందరరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. 2006లో తిరుపతిలో అప్పటి ఏపీ గవర్నర్ రామేశ్వర్ ఠాకూర్ ద్వారా రాజీవ్ గాంధీ అత్యుత్తమ నాయకత్వ జాతీయ అవార్డుతో ప్రొఫెసర్ స్వామి నాథన్‌ను అగ్రశ్రీ సత్కరించినట్లు గుర్తు చేశారు. ప్రొఫెసర్ స్వామినాథన్ మృతి దేశంలోని వ్యవసాయ రంగానికి, రైతులకు తీరని లోటు అని తెలిపారు. ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు.

వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం



మీటర్లను తనిఖీ చేస్తున్న ఈఈ వాసురెడ్డి

చంద్రగిరి: వినియోగదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఏపీఎస్పీడీసీఎల్ చంద్రగిరి ఈఈ వాసురెడ్డి ఆదేశించారు. ఆయన గురువారం చంద్రగిరి పరిధిలో ఉన్న విద్యుత్ రెవెన్యూ కలెక్షన్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ సూచనల ప్రకారం సంబంధిత సిబ్బంది వేతనాల నుంచి అపరాధ రుసుము రికవరీ చేసి వినియోగదారుడికి చెల్లిస్తామన్నారు. విధుల్లో అలసత్వం వహించినా, అనధికారికంగా ఇతరులను డిపార్టుమెంట్‌లో పనులకు వినియోగించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా లో ఓల్టేజ్ సమస్య ఉంటే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఈ శేషారెడ్డి, ఏఈలు నాగరాజు, హరిప్రసాద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సమాజాన్ని మేల్కొలిపిన దార్శనికుడు జాషువా

తిరుపతి కల్చరల్: సమాజంలోని అసమానతలపై తన రచనల ద్వారా ప్రశ్నించి ఆలోచింపజేసిన దార్శనికుడు కవి గుర్రం జాషువా అని విశ్రాంత అచార్యుడు గార్లపాటి దామోదర నాయుడు కొనియాడారు. గుర్రం జాషువా జయంతి సందర్భంగా గురువారం అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో బైరాగిపట్టెడలోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో జాషువా సంస్మరణ పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. చెన్నై జనని సాహితీ సమితి ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల చెన్నయ్య, సభాధ్యక్షుడు అవధాని ఆముదాల మురళి మాట్లాడుతూ వివక్షకు గురవుతున్న ప్రజల ఆత్మగౌరవం కోసం తన రచనలతో సమాజాన్ని మేల్కొలిపిన నవయుగ కవి చక్రవర్తి జాషువా అని కొనియాడారు. పుస్తక సంపాదకుడు మన్నవన గంగాధర ప్రాసద్ సమీక్ష చేస్తూ జనని పిలుపు మేరకు మూడు రాష్ట్రాల నుంచి 46 మంది కవులు, రచయితలు జాషువా సాహిత్యంపై పలు అంశాలపై వారి వారి శైలిలో కవితలు, పద్యాలు రాశారని తెలిపారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు, నిర్వాహకులు

ప్రముఖ కథా రచయిత పేరూరు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ జీవితంలో ఎన్నో అవమానాలు ఎదురైనా తెలుగు వారికి ఎన్నో ఆణిముత్యాలాంటి రచనలను అందించిన కవి జాషువా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరసం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యువశ్రీ మురళి, డాక్టర్ నెమిలేటి కిట్టన్న, కవులు, రచయితలు కలువగుంట రామూర్తి, టెంకాయల దామోదరం, వాకా ప్రసాద్, చెంచయ్య నాయుడు, రొద్దా సురేంద్ర, గండుపల్లి గోవిందయ్య, గురుదేవ్, కాంతారావు, సోమశేఖర్, బొగ్గవరపు శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

కరణాలను బీసీ జాబితాలో చేర్చాలి



తిరుపతి కల్చరల్: రాయలసీమ జిల్లాల్లోనున్న కరణాలను బీసీ-డీ జాబితాలో చేర్చి, ఆదుకోవాలని కరణం, శిష్టకరణం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పోలు మహంతి ఉమామహేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కరణాలు బీసీ-డి జాబితాలో ఉన్నారని తెలిపారు. రాయలసీమ జిల్లాల్లో కరణాలకు బీసీ జాబితాలో చేర్చలేదని వెల్లడించారు. 1970 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కరణాలు బీసీ జాబితాలో కొనసాగారని తెలిపారు. 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి కరణాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చారని వివరించారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లోనున్న కరణాలు బీసీ-డీ జాబితాలో ఉన్నారని తెలిపారు. రాయలసీమ జిల్లాల్లో కరణాలకు బీసీ-డీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. అనంతరం ఇటీవల ఏపీపీఎస్సీ గ్రూప్- 1 పరీక్షలో ఉత్తీర్ణులై శ్రీకాకుళం జిల్లా ఫైర్ అధికారిగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన పోలు మహంతి వెంకటసాయి రాజేష్, అదే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిపాలన అధికారిగా బాధ్యతలు చేపట్టిన పోలు మహంతి వెంకటసాయి మనోజ్‌ను ఘనంగా సత్కరించారు.

రేపు చిన్నగొట్టిగల్లులో ఉచిత వైద్య శిబిరం

భాకరాపేట : చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శ్రీధర్, షీలాభాను తెలిపారు. తిరుపతి పద్మావతి మెడికల్ కాలేజీ, స్విమ్స్, ఆయుర్వేదిక్ ఆసుపత్రుల వైద్యులు రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.